ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

అక్కన్నపేట, డిసెంబర్ 14: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అడిషనల్ డీఆర్డీవో రవీందర్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని జనగామ గ్రామంలోని ఐకేపీ(సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోని ధ్యానాన్ని వీలైనంత త్వరగా మార్కెట్‌కు తరలించాలన్నారు. ఆయన వెంట డీపీఎం విద్యాసాగర్, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు శివాచరణ్‌సింగ్, తిరుపతి, భిక్షపతి, రాజు, వీవోఏలు అనిత, స్వరూప, రైతులు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చేర్యాల, డిసెంబర్ 14 : మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన ఉత్కం వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎన్ ఆర్ఐ పెడుతల అమరేందర్‌రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు, ముస్కు లోకేందర్ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు పంపించగా, గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు ఆపాలి

రాయపోల్, డిసెంబర్ 14 : దౌల్తాబాద్ మండలం ముబారాస్‌పూర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు ఆపాలని సర్పంచ్ ఈదుగాని యాదగిరి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డీఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముబారాస్‌పూర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముబారాస్‌పూర్ బస్టాండ్ వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా అధ్యక్షుడిగా నరసింహాచారి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 14 : బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అనంతోజు నరసింహాచారి ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలేశ్‌యాదవ్ గురువారం నరసింహాచారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ సమస్యల సాధనకు తన వంతు కృషి చేస్తానన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మర్కూక్, డిసెంబర్ 14 : మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ పాండుగౌడ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.. కాపర్ చోరీ

అక్కన్నపేట, డిసెంబర్ 14 : మండలంలోని తొండూరి వెంకటయ్య వ్యవసాయ బావి వద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని కాపర్‌ను బుధవారం రాత్రి చోరీ చేసినట్లు విద్యుత్ ఏఈ హరీశ్ రెడ్డి, లైన్‌మన్ ఎల్లయ్య తెలిపారు. ఇది గమనించిన రైతులు విషయాన్ని విద్యుత్ అధికారులకు గురువారం సమాచారం అందించారు. వారు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి, ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్‌ను దొంగిలించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చేర్యాల, డిసెంబర్ 14 : మండలంలోని ముస్త్యాల 33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా చేర్యాల సబ్ డివిజన్ పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని గ్రామాల్లో శనివారం త్రీఫేజ్ కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ రత్నాచారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు మండలాల్లోని గ్రామాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సింగిల్ ఫేజ్ కరెంట్ మాత్రమే సరఫరా అవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

దుబ్బాక : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు

మిరుదొడ్డి, డిసెంబర్ 14 : దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల సత్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, సీనియర్ నాయకులు కాస కిష్టయ్య, గుండం రాజమహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దుబ్బాక..

దుబ్బాక, డిసెంబర్ 14 : దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కైలాస్, బీఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, యాదగిరి ఉన్నారు.

దుబ్బాక : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

మిరుదొడ్డి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిరుపేదలకు కల్యాణలక్ష్మి పథకం వరం

హుస్నాబాద్ టౌన్, డిసెంబర్ 14 : నిరుపేద కుటుంబానికి కల్యాణలక్ష్మి పథకం వరంలా మారిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లలకు మాజీ సీఎం కేసీఆర్ మేనమామలా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, ఇన్‌చార్జి మేనేజర్ కృష్ణ, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బొజ్జ హరీశ్, దొడ్డి శ్రీనివాస్, సరోజన, చిత్తారి పద్మ, వల్లపు రాజు, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, సీపీఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజు, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ శంకర్, బీఆర్ఎస్ నాయకుడు మిల్కూరి రవీందర్, కాంగ్రెస్ నాయకుడు సది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న

సమష్టి కృషితోనే అభివృద్ధి

మాట్లాడుతున్న ఎంపీపీ అరుణాదేవి

నంగునూరు, డిసెంబర్ 14 : ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ జాప అరుణాదేవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నివేదికలతోపాటు గ్రామాలవారీగా ప్రజా సమస్యలను వివరించారు. వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ రైతుబంధు పథకం ద్వారా వానకాలం 2023 సంవత్సరానికి 16,848 మంది రైతులకు రూ.19.16 కోట్ల పెట్టుబడి సాయం అందజేశామన్నారు. ఈ యాసంగికి మరో 519 మంది రైతులు కొత్తగా అర్హత పొందరన్నారు. రైతుబీమా పథకం ద్వారా ఇప్పటివరకు మండలంలో 226 మంది రైతులకు వారి నామినీ ఖాతాలో డబ్బులు జమ చేశామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమ, వైస్ ఎంపీపీ రేణుకావేణుగోపాల్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు రమేశ్, ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఈవో దేశిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓడినా ప్రజలతోనే ఉంటా : ఈటల

వర్గల్, డిసెంబర్ 14 : అసెంబ్లీ బరిలో గజ్వేల్ నుంచి ఓడినా ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటానని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సాధారణమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. గురువారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్, వర్గల్ మండలం గౌరారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ములుగు, వర్గల్ మండలాల బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు, గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేశ్‌గౌడ్, రాంరెడ్డి, ములుగు, వర్గల్ మండలాల అధ్యక్షులు రమేశ్, శ్రీరాంశ్రీకాంత్, నాయకులు ప్రదీప్‌గౌడ్, పాండు, వెంకట్, మధు, మహిపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ మండల నాయకులు

బెజ్జంకి, డిసెంబర్ 14 : మాజీ మంత్రి హరీశ్‌రావును మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల నాయకులు కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హరీశ్‌రావును కలిసినవారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే 'పల్లా'కు శుభాకాంక్షలు

పల్లాను కలిసిన చందు

చేర్యాల, డిసెంబర్ 14 : జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గురువారం అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఇబ్రహీంపూర్‌ను సందర్శించిన ట్రైనీ అధికారులు

ఇబ్రహీంపూర్‌లో పార్కును సందర్శించిన ట్రైనీ అధికారులు

నారాయణరావుపేట, డిసెంబర్ 14 : ఇబ్రహీంపూర్ గ్రామం చాలా బాగుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మిజోరాం, బీహార్ రాష్ట్రాలకు చెందిన గ్రూప్-1 ట్రైనీ అధికారులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామాన్ని హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 150 మంది ట్రైనీ అధికారులు సందర్శించారు. గ్రామంలో పల్లెప్రకృతి వనం, సామూహిక గొర్రెల షెడ్డు, ఇంకుడు గుంతలు, హరితహారం మొక్కలు, పార్కు, వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, గ్రామ పంచాయతీ భవనంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించారు. వారి వెంట కో-ఆర్డినేటర్లు శరత్‌కుమార్, సురేశ్‌కుమార్, ఎంపీడీవో మురళీధర్‌శర్మ, పంచాయతీ కార్యదర్శి హర్షద్, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు ఉన్నారు.

దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం

చేర్యాల, డిసెంబర్ 14 : పట్టణంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు పురోహితులు వరుణపూజ, గణపతి పూజ, స్వస్తివాచనము, ఋత్విగ్వరణం, అంకురారోపణము, అఖండ దీపస్థాపన, మాతృక నవగ్రహ మండపం, వాస్తు, క్షేత్రపాలక, ప్రధాన కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, మండప దేవతాహవనం పూజలు చేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా సయ్యద్ సందానీ , S/o. కీ॥శే॥ సయ్యద్ షుజాయత్ అలీ, & సబిహా తహ్‌సీన్, W/o. సయ్యద్ సందానీ, ఇద్దరి నివాసం చార్వాదాన్ స్ట్రీట్, సిద్దిపేట టౌన్ & జిల్లా గార్లు సిద్దిపేటలోని ఖాదర్‌పుర లొకాలిటీలో సర్వే నెం. 2216, ప్లాటు నెం. 60, విస్తీర్ణం 206.66 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము "ICICI BANK , సిద్దిపేట బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ సయ్యద్ సందానీ, సబిహా తహ్‌సీను గార్లు ఇట్టి ప్లాటును ఆసాని ప్రసన్న, W/o. చక్రధర్‌రెడ్డి, R/o. ఖాదర్‌పుర, సిద్దిపేట జిల్లా గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 7519/2022 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1207/2010 పోయినదని సయ్యద్ సందానీ, సబిహా తహ్‌సీన్ గార్లు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై గాని లేదా పై ప్లాటుపై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "ICICI BANK సిద్దిపేట బ్రాంచ్ వారు ప్రోసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర,
కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999